క్లుప్తంగా

'వై ఏపీ నీడ్స్ జగన్'పై సమీక్ష



సమీక్షిస్తున్న వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు కామిరెడ్డి నాని

దెందులూరు: ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం పూర్తిగా విజయవంతం కావాలని వైఎస్సార్ సీపీ దెందులూరు మండలాధ్యక్షుడు కామిరెడ్డి నాని అన్నారు. గురువారం కొత్తగూడెంలో గ్రామ సర్పంచ్ పరసా లక్ష్మీసుజాత కనకరాజు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కోటిపల్లి సురేష్, ఎంపీటీసీ పులవర్తి వరమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి పులవర్తి సంతోష్, సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి), నాయకులతో కార్యక్రమంపై చర్చించారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సూచనలను తెలియజేశారు. కొత్తగూడెంలో కార్యక్రమం విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

సంప్రోక్షణకు సిద్ధమైన శివాలయం



భీమడోలులో ముస్తాబైన శివాలయం

భీమడోలు: శతాబ్దాలుగా ఆదరణకు నోచుకోని భీమడోలులోని అతిపురాతన దేవాలయం శ్రీ పార్వతీ సమేత భీమేశ్వర స్వామివారి ఆలయాన్ని దాతలు, భక్తుల విరాళాలతో అభివృద్ధి చేశారు. ఆలయంలో అడుగు పెట్టగానే ఆధ్యాత్మిక భావన గోచరించేలా ఆలయ అభివృద్ధి కమిటీ ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేసింది. ఈనెల 10వ తేదీ శుక్రవారం ఉదయం 9.30 గంటల నుంచి ఆలయంలో సంప్రోక్షణ పూజలు చేసేందుకు అభివృద్ధి కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

సీసీ డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన



సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదపాడు: సంక్షేమం అభివృద్ధి రెండుకళ్లలా భావించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి తెలిపారు. పెదపాడు మండలలలోని తోటగూడెం గ్రామంలో సీసీ డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ఏఎంసీ అధ్యక్షుడు అప్పన ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, బీసీసెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, స్థానిక సర్పంచ్ ఏనుగ అబ్రహం, ఎంపీటీసీ అక్కినేని గోపి, విజిలెన్స్ మోనటరింగ్‌కమిటీ సభ్యుడు కత్తుల రవికుమార్ పాల్గొన్నారు.

సేంద్రియ ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలు



పెదవేగిలో సేంద్రియ పద్ధతిలో సాగు చేసిన కూరగాయల స్టాల్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

పెదవేగి: సేంద్రియ పద్ధతిలో సాగు చేసిన వ్యవసాయ ఉత్పత్తులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని పెదవేగి వ్యవసాయ అధికారి ఎం.ప్రియాంక తెలిపారు. గురువారం పెదవేగి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కూరగాయల స్టాల్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఓ ప్రియాంక మాట్లాడుతూ సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేస్తే రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గడమే కాకుండా అధిక ఆదాయం సమకూరుతుందన్నారు. కార్యక్రమంలో రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ రామారావు, ఐసీఆర్‌పీలు చందు సత్తిబాబు, సరోజిని, రిబ్కా సిబ్బంది పాల్గొన్నారు.

సూర్యకాంతం శత జయంతి సభలో కృష్ణకు సత్కారం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): నగరానికి చెందిన యువ వ్యాసకర్త తంజంగారి కృష్ణకు చెన్నైలో జరిగిన తెలుగువారి గయ్యాళి అత్త సూర్యకాంతం శత జయంతి వేడుకలో అరుదైన గౌరవం లభించింది. చెన్నైలోని ఆంధ్రా సోషల్ అండ్ కల్చరల్ సెంటర్‌లో ఇటీవల సినీ నటి, గయ్యాళి పాత్రలకు పెట్టింది పేరైన సూర్యకాంతం శత జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగింటి అత్తగారు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకంలో నగరానికి చెందిన యువ వ్యాసకర్త తంజంగారి కృష్ణ రచించిన తెలుగువారి సొత్తు గయ్యాళి సూర్యకాంతం అత్తమ్మ అనే వ్యాసం ప్రచురితమైంది. ఈ నేపథ్యంలో కృష్ణను మాజీ ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్యానాయుడు, సూర్యకాంతం కుమారుడు అనంత పద్మనాభమూర్తి సత్కరించి జ్ఞాపిక బహూకరించారు.

రాష్ట్రానికి మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలి

ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు



అర్ధవరంలో మహిళలకు సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

గణపవరం: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల ముఖాల్లో చిరునవ్వులు చూడాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాల్సిన అవసరం ఉందని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. గురువారం సాయంత్రం గణపవరం మండలం అర్ధవరం గ్రామంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం ఇంత వరకూ అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఏ ప్రభుత్వానికి సాధ్యంకాని విధంగా కనీవినీ ఎరుగని రీతిలో అమలు చేసి సరికొత్త రికార్డు సృష్టించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తే మరిన్ని సరికొత్త పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతారన్నారు. నాలుగున్నర సంవత్సరాలలో ఎన్నికల హామీలను నూరుశాతం అమలు చేసి, ఎలాంటి సిఫార్సులు, లంచాలు లేకుండా పథకాల లబ్ధిని నేరుగా లబ్ధిదారులకే అందించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ తరహాలో తీర్చిదిద్ది, పేదల పిల్లలు ఆంగ్ల మాధ్యమంలో అంతర్జాతీయ సిలబస్‌లో చదువుకునే అవకాశం జగన్ కల్పించారన్నారు. విద్య, ఆరోగ్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి రెండూ నయాపైసా ఖర్చు లేకుండా ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు, ఉచిత పంటల బీమా, రైతుభరోసా సహాయం, ఎరువులు, విత్తనాలకు రాయితీ, ఆర్‌బీకేల ద్వారా ఉచిత సేవలు అందించి ప్రభుత్వం రైతులకు వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి ఎవరూ లేరని అందుకే రాష్ట్రానికి జగన్ నాయకత్వం అవసరమన్నారు. జగన్ పాలనలో అభివృద్ధి మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉందని, కానీ పచ్చ మీడియా అభివృద్ధిపై దుష్ప్రచారం చేస్తుందని విమర్శించారు. ప్రజలు ఎవరి మాటలూ నమ్మవద్దని ఆత్మ పరిశీలన చేసుకుని మళ్లీ ఎవరిని అధికారంలోకి తీసుకురావాలో నిర్ణయించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామానికి ఇంతవరకూ ఏఏ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం మంజూరయాయో తెలిపే వివరాల బోర్డును ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ అర్ధవరం రాము, జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దండు రాము, సర్పంచ్ గాతల సుజాత, ఎంపీటీసీ సభ్యుడు సుభాష్, నాయకులు పాల్గొన్నారు.



ఉంగుటూరు: మాట్లాడుతున్న మరడ మంగారావు

రాష్ట్రానికి జగనే సీఎంగా ఉండాలి

ఉంగుటూరు: పాలనలో నూతన అధ్యాయం లిఖించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పటికీ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగానే ఉండాలని వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు మరడా మంగారావు అన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం వైఎస్సార్ సీపీ నాయకులు బాదంపూడి గ్రామంలో గురువారం నిర్వహించారు. గ్రామంలో రూ.25.60 కోట్లతో అభివృద్ధి. సంక్షేమం జరిగిందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ప్రజలు దీవించాలని కోరారు. సొసైటీ అధ్యక్షుడు పాపారావు బాబ్జి, జెడ్పీటీసీ సభ్యురాలు కోరిపల్లి జయలక్ష్మి, వైఎస్సార్ సీపీ సచివాలయ కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ, గ్రామ సర్పంచ్ కంకటాల పద్మలీల, ఉప సర్పంచ్ దాసరి అప్పన్న, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందా జయలక్ష్మి, జిల్లా పంచాయతీ రాజ్ అధ్యక్షుడు పుప్పాల గోపి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, ఎంపీడీవో ప్రేమాన్విత తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని మరోసారి సీఎంను చేద్దాం



నిడమర్రు: సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న సంకు సత్యకుమార్, కోడే కాశి

నిడమర్రు: సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని జెడ్పీటీసీ కోడే కాశి అన్నారు. గురువారం పెదనింద్రకొలను గ్రామ సచివాలయం-2లో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. అనే కార్యక్రమానికి పార్టీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంపై లెక్కలతో రూపొందించిన బోర్డును పార్టీ శ్రేణులు ఆవిష్కరించారు. అనంతరం జెడ్పీటీసీ మాట్లాడుతూ సచివాలయం పరిధిలో రూ.18.70 కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జమ చేసారన్నారు. పార్టీ అధ్యక్షుడు కోడూరి రాంబాబు, వైస్ ఎంపీపీ బండి రమణ విస్సాకు, సర్పంచ్ ముగ్గళ్ల యాకోబు, ఎంపీటీసీ చినమిల్లి శ్రీను, ఆర్‌బీకే చైర్మన్ పుప్పాల సుబ్బారావు, జిల్లా కార్యదర్శి వేగేశ్న వెంకట సుబ్బరాజు, మాజీ ఎంపీటీసీ ఆవాల రాంబాబు పార్టీ నాయకులు దాసరి సురేష్, విప్పర్తి మధు కోడూరి రాంబాబు తదితరులున్నారు.

నేడు పెదనింద్రకొలను-1లో

పెదనింద్రకొలను గ్రామ సచివాలయం -1 వద్ద శుక్రవారం 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం మధ్యాహ్నం 3 గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు. పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే ఏపీకి జగనే సీఎంగా ఉండాలి



భీమడోలు: కురెళ్లగూడెంలో ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగలు

భీమడోలు: రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే ఏపీకి జగనే సీఎంగా ఉండాలని భీమడోలు ఎంపీపీ కనమాల రామయ్య అన్నారు. 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే'.. కార్యక్రమం మండలంలోని కురెళ్లగూడెంలో శుక్రవారం ప్రారంభమైంది. సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన నాలుగున్నర ఏళ్లలో ప్రభుత్వం నుంచి ప్రజలకు అందిన సంక్షేమ లబ్ధి వివరాలు తెలిపే భారీ ఫ్లెక్సీని ఆవిష్కరించారు. గ్రామంలోని ప్రజలందరికి అన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు గానూ ప్రభుత్వం నుంచి రూ.18.66 కోట్ల లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులతో నిర్వహించిన సమావేశానికి సర్పంచ్ గుడివాడ నాగ గౌతమి సీతా రామాంజనేయులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, ఉంగుటూరు ఎమ్మెల్యే వాసుబాబు సోదరుడు పుప్పాల కార్తీక్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే'.. మా కుటుంబానికి అన్ని విధాలుగా ఆర్థిక భరోసా కల్పించారని, మరోసారి సీఎం అయితే పేదలందరికీ మేలు జరుగుతుందని ముక్తకంఠంతో తమ మనోగతాన్ని వ్యక్తం చేసారు. అనంతరం సచివాలయ పరిధిలోని ఇంటింటికీ వెళ్లి వారికి చంద్రబాబు, జగన్ ప్రభుత్వాల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చిన హామీలను వారికి వైసీపీ శ్రేణులు వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, మండల సచివాలయాల కన్వీనర్ మద్దుల రాజా, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, చైతన్య యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పి.మాన్‌సింగ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నీలపాల గంగాధరరావు, నాయకులు కురెళ్ల నారాయణస్వామి, ఏవో ఎస్‌పీపీ ఉషారాణి, ఈవో ఆర్‌డీ సుందరి, గ్రామ కార్యదర్శి గౌతమి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

మహాసభను విజయవంతం చేయండి

దెందులూరు: ఈనెల 11న హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభను రాష్ట్రంలో మాదిగలంతా హాజరై విజయవంతం చేయాలని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తనగాల శేఖర్, రాష్ట్ర నాయకుడు బయ్యారపు రాజేశ్వరరావు, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు సురేష్, కృష్ణా జిల్లా నాయకుడు యువరాజ్ పిలుపునిచ్చారు. గురువారం వారు కొత్తపల్లిలో మాట్లాడుతూ దశాబ్దాలుగా మాదిగలు, ఉపకులాలు ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో వెనుకబడి ఉన్నారన్నారు. మాదిగల విశ్వరూప మహాసభకు ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతున్న నేపథ్యంలో మాదిగలందరూ హాజరుకావాలని కోరారు.

నేడు దెందులూరు మండల సర్వసభ్య సమావేశం

దెందులూరు: దెందులూరు మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ భీమరాజు తెలిపారు. ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు విధిగా హాజరుకావాలని ఎంపీడీఓ కోరారు.

మద్యం బాటిళ్ల స్వాధీనం

గణపవరం: మండలంలోని మల్లపరాజుపేట గ్రామం కేశవరం బ్రిడ్జి సెంటర్‌లో అనుమతి లేకుండా మద్యం సీసాలు అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసి, 25 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వి.వెంకటేశ్వరరావు తెలిపారు. కేశవరం బ్రిడ్జి వద్ద అక్రమంగా మద్యం సీసాలు అమ్ముతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు గురువారం పోలీసులు ఆకస్మిక దాడి చేయగా, పంపన వీర వెంకట శివన్నారాయణ అనే వ్యక్తి ఒక సంచిలో మద్యం బాటిళ్లు పెట్టుకుని అమ్ముతుండగా అతనిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

రూ.30 వేల విలువైన టపాసులు స్వాధీనం

పెదవేగి: అనధికారికంగా దాచిఉంచిన దీపావళి టపాసులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా టపాసులు ఉంచితే చర్యలు తప్పవని పెదవేగి ఎస్సై ఎం లక్ష్మణ్ హెచ్చరించారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పెదవేగి మండల కూచింపూడిలో టపాసులు దొంగతనంగా దాచి ఉంచారని అందిన సమాచారం మేరకు ఎస్సై తన సిబ్బందితో దాడి చేయగా, కూచింపూడి గాంధీ బొమ్మ సెంటర్‌వద్ద రూ.30వేల విలువచేసే దీపావళి టపాసులు దొరికాయని, అనుమతులు లేకుండ దాచి ఉంచిన టపాసులను స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

విద్యార్థుల కొట్లాట

దెందులూరు: మండలంలోని గోపన్నపాలెం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగింది. ఇటీవల పదో తరగతిలో రెండు సెక్షన్ల మధ్య గొడవ జరిగితే ఉపాధ్యాయులు రెండు సెక్షన్ల విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. అయితే బుధవారం మళ్లీ ఇద్దరు విద్యార్థులు గొడవపడడంతో ఓ విద్యార్థి చేతికి గాయమైంది. బాధిత విద్యార్థికి ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో వైద్యం చేయిస్తున్నారు. డీఈఓ సమాచారం తెలుసుకుని దాడి చేసిన విద్యార్థిపై కేసు పెట్టాలని దెందులూరు ఎస్సైను కోరారు. దీంతో బాధిత విద్యార్థి ఫిర్యాదు మేరకు ఎంఎల్‌సీ కేసుగా నమోదు చేశామని దెందులూరు ఎస్సై చల్లా కృష్ణ వివరించారు. అయితే ఈ ఘటనపై గురువారం సాయంత్రం జిల్లా విద్యాశాఖాధికారి శ్యామ్‌సుందర్, పెదవేగి సీఐ శ్రీనివాస్ విచారణ నిర్వహించారు. ఘర్షణ జరగడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో కొట్లాటకు దిగిన ఇద్దరూ విద్యార్థులను వారం రోజుల పాటు సస్పెండ్ చేశామని జిల్లా విద్యాశాఖాధికారి శ్యామ్‌సుందర్ తెలిపారు.

ఉల్లాసంగా ఆటల పోటీలు

భీమడోలు: దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవంలో భాగంగా గురువారం మండలంలోని పలు పాఠశాలల్లోని చిన్నారులు వివిధ రకాల ఆటల పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. దుద్దేపూడి పంచాయతీ పరిధిలోని అన్నేవారిగూడెం యూపీ పాఠశాల హెచ్ఎం ఎస్‌కే మస్తాన్ ఆధ్వర్యాన టీచర్లు పర్యవేక్షణలో సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో గన్నీ బ్యాగ్స్, లెమన్ స్పూన్, షాట్‌పుట్ త్రో పోటీలను నిర్వహించారు. ఆట పాటల ద్వారా విద్యార్థుల్లో శారీరక, మానసిక ఆరోగ్యం సిద్ధిస్తుందని టీచర్లు తెలిపారు. శుక్రవారం మరిన్ని పోటీలను నిర్వహించి విజేతలకు ఈనెల 14వ తేదీన బహుమతులను అందిస్తామని హెచ్ఎం పేర్కొన్నారు. కార్యక్రమంలో టీచర్లు స్వర్ణలత, విజయకుమారి, జ్యోతిబసు, దుర్గా ప్రసాదిని, ఝాన్సీ, శారారాణి, రవిభారతి, కె.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేశమంతా ప్రశంసించేలా జగన్ పాలన

దెందులూరు ఎమ్మెల్యే కొఠారు



దెందులూరు: జోగన్నపాలెంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి



పెదపాడు: వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదవేగి: నాలుగున్నర ఏళ్లలో పరిపాలనా సంస్కరణలు, వినూత్న కార్యక్రమాల ద్వారా దేశమంతా ప్రశంసించేలా మన రాష్ట్రం పురోభివృద్ధిని సాధించిందని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో ప్రతి ఇంటికీ, ప్రతి పౌరుడికీ ప్రత్యక్షంగా, పరోక్షంగా చేకూర్చిన మేలును వివరించేలా నిర్వహించనున్న 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని గురువారం పెదవేగి మండలం కొప్పాక గ్రామ సచివాలయం వద్ద ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ ఈ నాలుగున్నర ఏళ్లలో పరిపాలన కాలంలో మీకు మా ప్రభుత్వం వల్ల మేలు జరిగితేనే మాకు మరో అవకాశం ఇస్తూ ఓటేయ్యండని ప్రజలను కోరారు. అనంతరం 33 మంది పేదలకు ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముందుగా సంక్షేమ పథకాల ప్రదర్శన ఫ్లెక్సీని అబ్బయ్యచౌదరి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ విజయ్‌బాబు, నాయకులు ఘంటా ప్రసాద్, జానంపేట బాబు, భూస్వామి, మెట్లపల్లి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

దెందులూరులో..

దెందులూరు: గత ప్రభుత్వ హయాంలో పేద ప్రజలకు బూటకపు వాగ్దానాలు చేశారని దెందులూరు ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి అన్నారు. జోగన్నపాలెంలో గురువారం దెందులూరు జెడ్పీటీసీ సభ్యురాలు నిట్టా లీలానవకాంతం గంగరాజు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నిట్టా గాంధీ, కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ పాకలపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వై ఏపీనీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనకు తమ పాలను తేడా చూడాలని ప్రజలను కోరారు. జోగన్నపాలెంలో రూ.11 కోట్లతో సీసీ రోడ్లు, డ్రెయిన్లు నిర్మించి అభివృద్ధి చేశారు. అనంతరం ఆయన గ్రామంలో గడప గడప కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను విని సంబంధిత అధికారులకు సమస్య పరిష్కారాలకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, వైస్ చైర్మన్ పి.విజయ్‌బాబు, ఎంపీపీలు పెన్మెత్స శ్రీనివాసరాజు, తాతా రమ్యశ్రీ, బత్తుల రత్నకుమారి, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తేరా ఆనంద్, ఏఎంసీ చైర్మన్ అప్పన్న ప్రసాద్, వైస్ చైర్మన్ కాటి సుధాకర్, పార్టీ మండల అధ్యక్షులు కామిరెడ్డి నాని, మాజీ ఏఎంసీ చైర్మన్ మేకా లక్ష్మణరావు, విజయవాడ కనకదుర్గమ్మ ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, జిల్లా బీసీ కమిటీ సభ్యులు పోకల రాంబాబు, గుత్తా ప్రసాద్, పెదవేగి మండల పార్టీ అధ్యక్షులు జానంపేట బాబు, దెందులూరు మండల సచివాలయాల కన్వీనర్ కట్టా ఏసుబాబు, సర్పంచులు పర్వతనేని శ్రావణిసుధీర్, బోదుల స్వరూప్, కోటే నాగ మల్లేశ్వరి కుమార్, చిలకా వెంకట సుబ్బారావు, బైగాని వెంకటేశ్వరమ్మ శ్రీమన్నారాయణ, యలమర్తి రేవతి రామకృష్ణ, మెండెం సంతోష్‌కుమార్, కూరపాటి ప్రభుదేవా, తహసీల్దార్ ఎన్‌వీ నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

పెదపాడులో...



పెదవేగి: సంక్షేమ పథకాల పట్టిక పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి

పెదపాడు: పాఠశాలలను నాడు-నేడు ద్వారా మెరుగుపరచడంతో పాటు మెరుగైన వైద్యసాయాన్ని అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి కొనియాడారు. పెదపాడు మండలంలోని తోటగూడెంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో తొలుత పార్టీ స్థూపాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏఎంసీ అధ్యక్షుడు అప్పన ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి,గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపి, ఏలూరు డివిజన్ విజిలెన్స్ మోటనరింగ్ కమిటీ సభ్యుడు కత్తుల రవికుమార్, సర్పంచ్ ఏనుగ అబ్రహం, రాజుపేట సర్పంచ్ తొండురు క్రాంతి కుమార్, గోగుంట, పెదపాడు సొసైటీ అధ్యక్షులు భావరాజు సత్యనారాయణ, అక్కినేని రాజశేఖర్, గరికపాటి పాండురంగారావు, సీనియర్ నాయకుడు గారపాటి బాస్కరరావు, కంభంపాటి సుబ్రహ్మణ్యేశ్వరరావు, చింతల ఆనంద్, కొత్తూరు విమలారావు, ఎంపీడీవో సాధనాల సూర్యకుమార్ వైఎస్సార్ సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

రూ.1400 కోట్లతో గ్రామాలకు వాటర్ గ్రిడ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాసరాజు

ఏలూరు రూరల్ : ఏలూరు రూరల్ గ్రామాల ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేందుకు ప్రభుత్వం రూ.1400 కోట్లతో వాటర్ గ్రిడ్ నిర్మించనున్నట్టు ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు అన్నారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి కృషితో ప్రాజెక్టు త్వరలో కార్యరూపం దాల్చనుందన్నారు. గురువారం ఏలూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీడీఓ బి.ప్రణవి పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాలిపూడి సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ బొల్లిముంత రాము, మాదేపల్లి సర్పంచ్ కొరపాటి శ్రీరామ్ ప్రభుదేవ్ మాట్లాడుతూ ఏలూరు డ్రెయిన్ నీరు జాలిపూడి పంట కాలువల్లోకి పారడం వల్ల చెరువుల్లో తాగునీరు కలుషితమౌతోందన్నారు. ఈ సమస్యకు శాస్వత పరిష్కారం చూపాలని కోరారు. దీనిపై స్పందించిన శ్రీనివాసరాజు సమస్యను ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి కొద్దికాలం క్రితం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని చెప్పారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు ఆశ్రం వైద్య కళాశాల పరిసరాల్లో గోదావరి నీటితో వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేయనున్నారని వివరించారు. ఈ నీటిని శుద్ధిచేసి నేరుగా మాదేపల్లి, లింగారావుగూడెం, శ్రీపర్రు, మానూరు, మహేశ్వరపురం, కలకుర్రుతో పాటు చాటపర్రు, జాలిపూడి, బాబూఖాన్‌గూడెం, మెరకకాట్లంపూడి, పల్లపుకాట్లంపూడి గ్రామాలకు పంపింగ్ చేస్తారని చెప్పారు. దీంతో ప్రజలకు సురక్షిత తాగునీరు అందుతుందన్నారు. కలుషిత నీటి సమస్య శాస్వతంగా పరిష్కారమౌతుందన్నారు. దీనిపై సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తేరా ఆనంద్, సర్పంచ్‌లు వర్రీ లక్ష్మీదుర్గ, ఎంపీటీసీ కాకర్ల తంబి తదితరులు అడిగిన ప్రశ్నలకు అధికారులు ఈ క్రింది విధంగా సమాధానమిచ్చారు.

- గ్రామాల్లో ప్రభుత్వం కోట్ల రూపాయలతో చేపట్టిన 11 సచివాలయాలు, 8 హెల్త్ సెంటర్లు, 52 సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని పీఆర్‌ఏఈ కృష్ణమోహన్ చెప్పారు.
- ఖరీఫ్ సాగులో 10,156 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశామని మండల వ్యవసాయ అధికారిణి జీవనసంధ్య తెలిపారు. ఇందుకోసం 2.53 లక్షల గోనె సంచెలు సిద్ధం చేస్తున్నట్టు చెప్పారు. రబీలో రైతులకు సబ్సిడీపై విత్తనాలు అందిస్తామన్నారు.
- మొండికోడులో రూ.15 లక్షలతో తాగు నీటి పైప్‌లైన్, కలకుర్రులో రూ.60 లక్షలతో ఓవర్‌హెడ్ ట్యాంక్, మైక్రోఫిల్టర్ వాటర్‌సిస్టమ్ పనులకు టెండర్లు పిలిచామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీకాంత్ చెప్పారు. గుడివాకలంక, శ్రీపర్రు, మాదేపల్లిలో నిర్మించిన ట్యాంకులు, పైప్‌లైన్‌కు ఇంటర్ కనెక్షన్ పనులు కొనసాగుతున్నట్టు వివరించారు.
- శ్రీపర్రులో 57 మంది పేదలకు కొత్తగా ఇంటి స్థలాలు మంజూరయ్యాయని తహసీల్దార్ జి.శ్రీనివాసరావు చెప్పారు. అర్హులు దరకాస్తు చేసుకున్న 90 రోజుల్లో పట్టాలు అందిస్తామన్నారు.
- ఏలూరు పాండురంగా థియేటర్ నుంచి చాటపర్రు వంతెన వరకు సుమారు 1500 మీటర్ల దూరం సీసీ డ్రెయినేజీ నిర్మాణానికి ప్రభుత్వం రూ.1.40 కోట్లు మంజూరు చేసిందని హౌసింగ్ అధికారులు చెప్పారు.